# నినాదం

నిఖార్సైన జర్నలిజం

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి | ఆదివారం, 16 ఆగస్టు 2026


## ఘనంగా ప్రణవ్ జన్మదిన వేడుకలు...

జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను శనివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



06

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు

జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం) :జమ్మికుంట పట్టణంలో 80 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో సిఐ రామకృష్ణ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవిస్తూ దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు రవి సంజయ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









### తహసిల్దార్ కార్యాలయంలో

జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ఏ శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ శంకర్ మాట్లాడుతూ, ముందుగా మండల ప్రజలకు కార్యాలయ సిబ్బంది కి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వాతంత్రం సాధించడం కోసం ఎంతోమంది అమరులు బలి అయ్యారని వారి అందరి బలిదానం తోనే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని వచ్చిన స్వాతంత్రాన్ని గౌరవిస్తూ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ సిబ్బంది రాజేందర్ నవీన్ తిరుపతి తో పాటు మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో

జిల్లాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి రాజా వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ లు అర్థిదారులు వ్యాపారులు హమాలీలు కార్మికులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్బర్‌నగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!!

చిలువేరు కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి.

06




గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం):ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను కందుల సంధ్యారాణి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశభక్తి భావనతో సమాజ సేవలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.



06

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

అనాథ పిల్లలు, వృద్ధులకు అన్నదానం..

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఈదులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం.

రామగుండం, ఆగస్టు 15 (నినాదం): రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 26వ డివిజన్‌లో గల తబిత పిల్లలు, వృద్ధుల ఆశ్రమంలో పిల్లలు, వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.కేక్ కట్ చేసి.. ఆప్యాయంగా అన్నదానం,ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఠాకూర్ అయోధ్య సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలు, వృద్ధులకు భోజనం వడ్డించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!!

ముువ్వన్నెల జెండా నీడలో దేశభక్తి వెల్లువ..

ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

కమాన్‌పూర్, ఆగస్టు 15 (నినాదం): కమాన్‌పూర్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా, దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ముస్త్యాల వాసంతి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ వైనాల రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ప్రవీణ్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



06



# ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత సంజయ్‌కు లేదు..

## – రాష్ట్ర సీనియర్ జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి ఆగస్ట్ 15 : ( నినాదం):ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక అర్హత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం భారీ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. పెన్షన్ల విషయం లోనూ వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సంజయ్‌కు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో పెన్షన్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు.మెట్‌పల్లిలో ఎన్నికలకు ముందు రూ.5కే భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించి.. ఎన్నికలు ముగిసిన వెంటనే నిలిపివేయడం పేద ప్రజలను మోసం చేయడమేనని జువ్వాడి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలోనూ గత ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లో ముఖ్య మంత్రిని విమర్శించడం సరికాదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అనారోగ్యానికి గురైన విషయాన్ని హేళనగా మాట్లాడటం సంస్కారహీనతకు నిదర్శనమని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచే పాలన సాగించారని ఆరోపిస్తూ.. ప్రజా సమస్యలపై పోరాడి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్‌రెడ్డిదేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంద న్నారు. వివిధ వర్గాలకు పెన్షన్లు అందించే ప్రక్రియను కూడా ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్, మెట్‌పల్లి మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ భక్తుల నరేశ్ మాట్లాడుతూ.. రైతుల సంక్షే మానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సన్నబియ్యం పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థపై అనేక విమర్శలు వచ్చాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రైసుద్దీన్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు గుడికందుల అజయ్, రెడ్‌బస్ మహేశ్, పందిరి రమేశ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తొగిటి అంజయ్య, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి బాపూజీ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేశ్, కాంగ్రెస్ నాయకులు వేమూరి లవ్‌కుమార్, మార్గం కిరణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### జాతీయ జెండా ఎగురవేసిన

## మున్సిపల్ కార్మికులు...



మెట్ పల్లి ఆగస్ట్ 15 : (నినాదం):80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సేవలను కొనియాడారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎండ, వానను లెక్కచేయకుండా నిత్యం విధులు నిర్వహిస్తూ పట్టణ పరిశుభ్రతకు కృషి చేస్తున్న కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్‌పర్సన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి అనిల్, జవాన్లు ముజీబ్, నిజాం, నరేష్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు...



మెట్ పల్లి ఆగస్ట్ 15 : ( నినాదం):పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని సూచించారు.ఈకా ర్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జెండా ఎగురవేతలు, ర్యాలీలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ





నినాదం బిచ్కుంద ప్రతినిధి ఆగస్ట్ 15 : ( నినాదం): దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని బిచ్కుంద పట్టణ కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

**పోలీస్ స్టేషన్ లో జెండా ఎగురవేత:**

ఉదయం 7:35 గంటలకు బిచ్కుంద రక్షకభట నిలయంలో CI రవి, SI రాజు, ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

**మున్సిపల్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో:**

బిచ్కుంద మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో చైర్మన్ సీమ శెట్కార్‌లి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. MPDO కార్యాలయంలో గోపాలకృష్ణ, తహసిల్దార్ కార్యాలయంలో MRO వేణుగోపాల్ జెండా ఎగురవేసి వచ్చిన సిబ్బంది, ప్రజాప్రతినిధులకు మిఠాయి, అరటి పండ్లు పంపిణీ చేశారు. MEO కార్యాలయంలో ఎంఈఓ ఆనంద్ కుమార్ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

**వివిధ సంస్థల ఆధ్వర్యంలో:**

1. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేలి కార్యాలయంలో జెండా ఎగురవేసి మిఠాయి పంపిణీ చేశారు.
2. మినీ ట్యాంక్ బండ్ వద్ద భూమి ఫౌండేషన్ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఇచ్చారు.
3. ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా జెండా ఎగురవేశారు.
4. శివాజీ చౌక్ ABVP గద్దె వద్ద ABVP సభ్యులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.
5. ప్రధాన కూడలిలోని అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద జెండా ఎగురవేశారు.
6. BJP మండల అధ్యక్షుడు శెట్టిపల్లి విష్ణు ఆధ్వర్యంలో తిరంగా పతాకం ఎగురవేశారు.

**పాఠశాలలు, ర్యాలీ:**

పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల మధ్య జెండా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే అశోక్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి విద్యార్థులు దేశభక్తి ఉపన్యాసాలను తెలిపారు.ప్రధాన పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి “భారత్ మాతాకీ జై” నినాదాలతో హోరెత్తించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.పట్టణమంతా జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో సందడిగా మారింది.

# విధి నిర్వహణలో ప్రతిభకు ప్రశంస...

### – మెట్‌పల్లి సీఐ సురేష్‌బాబుకు ప్రశంసాపత్రం



మెట్ పల్లి ఆగస్ట్ 15 : ( నినాదం):విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెట్‌పల్లి సీఐ సురేష్‌బాబు ను ప్రశంసాపత్రంతో సత్కరించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా సీఐ సురేష్‌బాబు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేసినందుకు గుర్తింపుగా ఈ ప్రశంస లభించింది. ఈ సందర్భంగా సీఐ సురేష్‌బాబుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఉత్తమ సేవలకు లభించిన ఈ గుర్తింపు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.





# బుగ్గారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బుగ్గారం, ఆగస్టు 15: బుగ్గారం మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నక్క రాజవ్వ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. వివిధ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





## చెన్నూరు రూరల్ సీఐ కృష్ణకు ప్రశంసా పత్రం



చెన్నూర్ ఆగస్టు 15 (నినాదం):మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంచిర్యాల: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో చెన్నూరు రూరల్ సీఐ కృష్ణకు ప్రశంసా పత్రం అంద జేశా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు శ్రీ హర్కర వేణుగోపాల్ రావు, జిల్లా కలెక్టర్, మంచిర్యాల డీసీపీతో పాటు పలువురు జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోలీస్ శాఖలో విధుల పట్ల చూపుతున్న అంకితభావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యం, ప్రజలకు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ ప్రశంసా పత్రాన్ని అందించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల చెన్నూరు రూరల్ సీఐ కృష్ణకు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## చెన్నూరు సీఐ బాన్సీలాల్‌కు ప్రశంసా పత్రం



చెన్నూర్ ఆగస్టు 15 (నినాదం) :స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం సీపి అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా చె న్నూరు సీఐ బాన్సీలాల్‌కు ప్రశంసా పత్రం అందజేశారు వివరాల్లోకి వెళ్తే పోలీస్ శాఖలో విధుల పట్ల చూ పుతున్న అంకితభావం, వృత్తి నైపు ణ్యం, క్రమశిక్షణతో పాటు సమా జానికి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వ ర్యంలో ఈ ప్రశం సా పత్రాన్ని అందిం చారు. సీఐ బాన్సీలాల్ విధుల్లో చూపుతున్న నిబ ద్ధత, అంకితభావం ప్రశంసనీ య మని సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినో త్సవం సందర్భం గా సేవలకు గుర్తింపుగా ప్రశం సా పత్రం అందుకోవడంతో పోలీస్ అధికారులు, సిబ్బంది సీఐ బాన్సీ లాల్‌ను అభినందించారు....

## కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్‌కు ప్రశంసా పత్రం



చెన్నూర్ ఆగస్టు 15 (నినాదం) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా కోటపల్లి ఎస్ఐ ఎస్. రాజశేఖర్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. పోలీస్ శాఖలో విధుల పట్ల చూపుతున్న అంకితభావం, వృత్తి నైపుణ్యం, సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఎస్ఐ రాజశేఖర్ సేవలను అభినందిస్తూ, ఆయన నిబద్ధత ప్రశంసనీయమని సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ గుర్తింపు లభించడం పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది ఎస్ఐ రాజశేఖర్‌ను అభినందించారు.

## మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

### జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి



మెట్ పల్లి ఆగస్ట్ 15 : (నినాదం):మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలు, పాటలు, ముగ్గుల పోటీల్లో విజేతలకు జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి బహుమతులు అందజేశారు. పోటీల నిర్వహణలో సహకరించిన అర్లొండర్ గంగాధర్‌ను, ప్రమోషన్‌పై బదిలీపై వెళ్తున్న జూనియర్ సూపరింటెండెంట్ వసంతను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ నీరటి రమణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్‌తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంకితభావానికి దక్కిన గౌరవం..

### ఉత్తమ వైద్యురాలిగా డాక్టర్ హేమిమా



బిక్కనూర్, ఆగస్టు 15(నినాదం): భిక్కనూర్ మండల కేంద్రంలోని స్థానిక ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలందిస్తున్న డాక్టర్ హేమిమా ఉత్తమ వైద్యురాలిగా గుర్తింపు పొందారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు. ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిలో ఒకరిని ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో వైద్య రంగంలో అంకిత భావంతో సేవలందిస్తున్న డాక్టర్ హేమిమా ఈ అరుదైన గౌరవాన్ని అందుకోవడం భిక్కనూర్ మండలానికి గర్వకారణంగా నిలిచింది. వైద్య వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ, ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉండటం, అత్యవసర సమయాల్లో సైతం సేవలు అందించడం, ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి మెరుగైన వైద్యాన్ని అందించడంలో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆమె చేస్తున్న కృషి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారుఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు డాక్టర్ హేమిమాకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



## గ్రామ గ్రామాన ఘనంగా జెండా పండుగ



మల్యాల ,ఆగస్టు 15 (నినాదం):స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శనివారం గ్రామ గ్రామాన ఘనంగా జెండా పండుగ నిర్వహించుకున్నారు మల్యాల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రఘువరన్, సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ రాజ్ కుమార్, ఎస్సై సందీప్, మండల విద్యాధికారి కార్యాలయం లో జయసింహారావు, మల్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోట్ల జయ -ప్రసాద్, అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షుడు పూడూరు గంగ స్వామి, ప్రభుత్వ స్కూళ్లలో, ప్రైవేట్ స్కూల్లో, కుల సంఘాల భవనాల వద్ద ఘనంగా జెండా పండుగ జరుపుకున్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం): మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నిమిషకవి రాజేష్, మండల ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వాసం మధుకర్, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, పెంబి మహేందర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పర్యటనలో హనుమంతరావుకు ఘన సన్మానం



కామారెడ్డి, ఆగస్టు15 (నినాదం): 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా కామారెడ్డి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు హనుమం తరావుకు ఘన సన్మానం నిర్వహించా రు.జెండా ఆవిష్కరణ కార్యక్ర మానికి హాజరైన హనుమంత రావును అదనపు కలెక్టర్ గిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్య, గ్రంథాలయాల అభివృ ద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలువురు చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### గంగా-జమునా తహజీబ్‌కు ప్రతీకగా..

# బర్కత్‌పురాలో స్వాతంత్ర్య సంబురాలు

మెట్ పల్లి ఆగస్ట్ 15 : (నినాదం):గంగా-జమునా తహజీబ్‌కు ప్రతీ కగా మెట్‌పల్లి పట్టణంలోని బర్కత్‌పురా నిలిచింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'బర్కత్‌పురా యూత్' ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక యువత, పెద్దల సమక్షంలో బర్కత్‌పురా యూత్ అధ్యక్షుడు తమీజుద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించి జాతీయ గీతాన్ని ఆలపించారు. భారత్‌మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.

**మతసామరస్యానికి ప్రతీకగా..**

వేడుకల్లో హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భిన్న మతాలకు చెందిన వారంతా ఒకే వేదికపై కలిసికట్టుగా జాతీయ పతాకానికి గౌరవం తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటారు. మత సామరస్యం, జాతీయ ఐక్యతే దేశ బలమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటారు.

**అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ..**

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై పోరాడారని గుర్తుచేశారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా భారతంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అబెల్, ముఫ్తీ అబూబకర్ అన్సారి, జకీర్, మసూద్, అజీమ్, యూసుఫ్, రయీస్, కోతా నవీన్, మతీన్ వాసే, సమీర్ (ఎల్‌టీ), ఆరిఫ్ షాబు తదితరులు పాల్గొన్నారు.



## అంతంపల్లి సొసైటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భిక్కనూర్, ఆగస్టు15(నినాదం): అంతంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో చైర్మన్ వళ్ళకొండ వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం దేశభక్తి గీతాలతో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏనుగు రాజిరెడ్డి,సొసైటీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామ సర్పంచ్ మంజుల సంజీవ్ రెడ్డి, వీడీసీ గంగారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



### తెలంగాణ విశ్వవిద్యాలయం

## దక్షిణ ప్రాంగణంలో త్రివర్ణ శోభ



బిక్కనూర్, ఆగస్టు15 (నినాదం): తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, బిర్సా ముండా, రాణి రుద్రమదేవి, రాణి అహల్యాబాయి, రాజ్‌గురు వంటి మహనీయులు చూపిన మార్గంలో యువత కుల, మత, జాతి భేదాలకు అతీతంగా ఐక్యతతో దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.లైబ్రరీ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. రాజేశ్వరి, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ అంజయ్య, హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి. సునీత, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ ఎం. యాలాద్రి, డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా, నరసయ్య, డాక్టర్ సునీల్, పోతన్న, విజయ్, మహిపాల్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు...

### సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు



బిక్కనూర్, ఆగస్టు 15 (నినాదం):భిక్కనూర్ మండలంలోని రేషన్ లబ్ధిదారులకు కామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దీ చంద్రకాంత్ రెడ్డి, భిక్కనూర్ సర్పంచ్ రేఖ సుదర్శన్, జీపీఓ రమేష్, కాశీరాం పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందించారు.కొత్తగా ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల వివరాలను ఆధునిక సాంకేతికతతో పొందుపరిచారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వారు పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

### వరకట్న వేధింపులు..

## మహిళ ఆత్మహత్య కేసులో భర్త అరెస్ట్




చెన్నూర్ ఆగస్టు 15 (నినాదం): మంచి ర్యాల జిల్లా జైపూర్: వరకట్న వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న కేసులో ఆమె భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన గుర్ర లక్ష్మి (28) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మృతురాలి తల్లి కుందే కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. లక్ష్మి భర్త సురేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి, ఎలాంటి పని చేయకుండా తిరుగుతూ అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. వివాహ సమయంలో రూ.3 లక్షల కట్నం ఇచ్చినప్పటికీ మరింత డబ్బు తీసుకురావాలని వేధించడంతో మనస్తాపానికి గురైన లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడైన సురేష్‌ను శనివారం సాయంత్రం ఇందారం స్టేజ్ వద్ద అరెస్ట్ చేసి, అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి సైకిల్ బహుకరణ



జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం) :జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి అక్షర అనే విద్యార్థినికి పట్టణానికి చెందిన అట్లాస్ సైకిల్ షాప్ డీలర్ వ్యాంసాని రమేష్ నూతన సైకిల్ ను బహుకరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అక్షర అనే అమ్మాయికి సుమారు పదివేల విలువచేసే సైకిల్ ని బహూకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, చాలా రోజుల నుండి నిరుపేద విద్యార్థినికి సైకిల్ అందించాలన్న ఆలోచన ఉందని గణతంత్ర దినోత్సవ సందర్భంగా నా కోరిక నెరవేరిందని తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మీ పై పెట్టుకున్న మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమ్ ఉపాధ్యాయులు రాజేందర్ రమేష్ స్వామి స్రవంతి అవినాష్ ఐలయ్య రేణుక సంతోష్ కుమార్ తోపాటు అనిత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ బిజెపి కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు కొలకాని రాజు ఎగురవేశారు, ఈసందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛ భారతదేశంలో జీవిస్తున్నామని తెలిపారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరుశురాం, రాజేష్ ఠాకుర్, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, కైలాసకోటి గణేష్, నిరుపరాణి, స్వరూప, గంగాభవాని, లక్ష్మి ప్రవీణ్ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## ఘనంగా రాజ్ ఠాకూర్,

## ప్రణవ్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం): రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట కొత్తపల్లిలోని స్పందన అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. అనంతరం స్వీట్స్, ఫ్రూట్స్, నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్లపెల్లి నాగరాజు మాట్లాడుతూ.. రాజ్ ఠాకూర్, ఓడితల ప్రణవ్‌లు పేదలు, యువత, విద్యార్థులు, రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఇద్దరు నేతలు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, సాయిని రవి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, ఎండీ గౌస్, సుంకరి శ్యామ్, కుమ్మరి శ్యామ్, కొలుగూరి శ్రీకాంత్, బాబాజీ నాగరాజు, మాచర్ల వినయ్, నాగండ్ల నరేష్, పర్లపెల్లి భరత్, కట్ల రాజుతో పాటు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం యోధుల త్యాగాలు మరువలేనివి

### కాంగ్రెస్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాజోద్దీన్

కరీంనగర్, ఆగస్టు15(నినాదం):80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని 61వ డివిజన్ కశ్మీర్‌గడ్డలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ కలీమొద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ తాజోద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తాజోద్దీన్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌తో పాటు మౌలానా అబుల్ కలాం ఆజాద్, టిప్పు సుల్తాన్, అష్ఫాఖుల్లా ఖాన్, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, బేగం హజ్రత్ మహల్ తదితరులు చేసిన త్యాగాలను దేశ ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లిం సమాజానికి చెందిన పలువురు నాయకులు, మత పెద్దలు, ఉలేమాలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రను వక్రీకరించకుండా అన్ని వర్గాల త్యాగాలను గౌరవించాలని అన్నారు. దేశ ప్రజలను కుల, మతాల పేరుతో విభజించే ప్రయత్నాలను తిప్పికొట్టి జాతీయ ఐక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రతి ఒక్కరి త్యాగాలను గౌరవిస్తూ ప్రజలు ఐక్యంగా దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకులు, డివిజన్ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ చాంద్, సాజిద్ భాయ్, సయ్యద్ కరీం,



ఫెరోజ్, రాజ్‌కుమార్, అబ్దుల్ బారీ, ఎండీ బషీర్, షెబానా, మహమ్మద్ హనీఫ్, జమీలొద్దీన్, ఎండీ అజీం, ముజాహిద్ అజీమ్, అబ్దుల్ రహ్మాన్, అఫ్జల్, నవీజ్, బదర్ భాయ్, హఫీజ్ భాయ్, జాకీర్ భాయ్, జలీల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### బీజేపీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన జాతీయ జెండా ఆవిష్కరణ

### దేశభక్తి నినాదాలతో మార్మోగిన పల్లెలు





గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం): అంతర్గాం మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంతర్గం, గోలివాడ, బ్రాహ్మణపల్లి, ఎక్లాస్పూర్ గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్మరణ బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడుతూ భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా కృషి చేయాలని

పిలుపునిచ్చారు. పాల్గొన్న బీజేపీ నాయకులు ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు బాలసాని సత్యం గౌడ్, కొల్లూరి లక్ష్మణ్, మీడివెల్లి అంజనీప్రసాద్, పసుల రాజశేఖర్, తీగుట్ల నవీన్, దొంతుల నర్సయ్య, మట్ట విష్ణుతో పాటు పార్టీ కార్యకర్తలు, యువత, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్

### హనుమాన్ దేవస్థానంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### 20లక్షల నిధులతో నూతన కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ..

జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పడమే కాదు దానికి అనుగుణంగా అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టేలా కృషి చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి హనుమాన్ దేవాలయానికి ప్రత్యేక నిధుల(ఎస్డీఎఫ్) ద్వారా 20లక్షలు కేటాయించిన విషయం తెలిసిందే. దానికి అనుగుణంగా శనివారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమ్యూనిటీ హాల్ భవనానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని,ఆలయ కమిటీ ఏర్పడిన వెంటనే ఇంచార్జి ప్రణవ్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని,దానికి ఇచ్చిన మాట ప్రకారం నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి



ఉందని,నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాలకు నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,ఆలయ చైర్మెన్ శంకర్,కమిటీ సభ్యులు,ఈఓ సుధాకర్,పట్టణ మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!!

**మొదటి పేజీ తరువాయి**




సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్, ఎస్సై కొట్టె ప్రసాద్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ తూర్పాటి స్వామి తదితరులు కూడా జాతీయ పతాకాలను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు.



**గ్రామాల్లోనూ మువ్వన్నెల పతాక రెపరెపలు**

మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు రంగు సత్యనారాయణగౌడ్, జంగిలి పోచాలు, గుమ్మడి శ్రీనివాస్, పొనగంటి కుమార్, పోల్ దాసరి వనిత--సాయికుమార్, పల్లె మాధవి--నారాయణ, బొంగోని సదయ్య తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపనతో ఆయా ప్రాంతాలు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి.రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ ఘనంగా వేడుకలువివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సయ్యద్ అన్వర్, కొయ్యడ సతీష్, తాటికొండ శంకర్ తదితర నాయకులు తమ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





**విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నుల పంపిణీ**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, ఏఎంసీ కార్యదర్శి ఈర్ల సురేందర్, ఆది వరాహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, నాయకులు ఇనగంటి రామారావు, అంబీరి శ్రీనివాస్ పటేల్, మత్స్యగిరి రాము, మట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు. వేడుకలు దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగాయి.

# ముస్త్యాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..!!

## అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న గ్రామస్తులు..

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని మాజీ సర్పంచ్ లావణ్య పిలుపు

గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం) :పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుని ఘన నివాళులు అర్పించారు.దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలి ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లావణ్య మాటాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. యువత దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఉపసర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ రావు, హెచ్‌ఎం రాజేందర్, వార్డు సభ్యులు గోసిక విజయ్‌కుమార్, సుందిల్ల శారద, సుందిల్ల కనకతార, గోసిక నర్సయ్య, గుమ్మడి మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్ సులోచన, వీవో సౌజన్య, నాయకులు విజేందర్‌రెడ్డి, రాము, రామగిరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణ, ప్రశాంత్, రాకేష్, వంశీ, సదానందం, సాగర్, వెంకటరాజం, గడ్డం సమ్మయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం) 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నాయకులు అలకుంట రాజేశం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అలకుంట రాజేశం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు దొబ్బాల తరుణ్ కుమార్, రఘు, అలకుంట శ్రీను, రాకేష్, దొబ్బాల వంశీ, మహేష్, ఉదయ్, అజయ్, వేణు ముదిరాజ్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని "జై హింద్ -- జై తెలంగాణ" నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

**మొదటి పేజీ తరువాయి**

అభివృద్ధి బాటలో రామగుండం

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న రామగుండం నియోజకవర్గం ప్రస్తుతం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సారథ్యంలో అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించి ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

ఈ సేవా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సేవా స్ఫూర్తితో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



## అక్బర్‌నగర్‌లో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!!

**మొదటి పేజీ తరువాయి**

ఈ కార్యక్రమంలో పోతరవేణి కుమార్ కుమార్, బండి రాములు, అశోక్, మధుకర్, దాసరి కుమార్ ,గడ్డం ప్రసాద్, సాయి చరణ్, సాయి, సాగర్ ,శివ ,అనగంటి శ్రీనివాస్, తిరుపతి, రాము, గోపి స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రణవ్ జన్మదిన వేడుకలు...

**మొదటి పేజీ తరువాయి**

కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ప్రణవ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రణవ్ బాబు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. యువకుడైన ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రణవ్ బాబు రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను నిండు నూరేళ్లు జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

